❖•❖•❖ 62 ❖•❖•❖

# శనివారము

*"మరునాడు అనగా సిద్ధపరచు దినమునకు మరుసటి దినమున ..." (మత్తయి 27:62).*

మత్తయి, యేసు సిలువమరణమును గూర్చిన వివరణ నిచ్చిన తరువాత, "*మరునాడు,* అనగా సిద్ధపరచు దినమునకు మరుసటి దినమును ..." అని వ్రాయుచున్నాడు (మత్తయి 27:62ఎ).

చారిత్రాత్మకమైన ఈ శనివారం వారికి ఎటువంటి దినమై యుండింది? శుక్రవారం నాడు వారి మెస్సీయా సిలువమరణ యాతనలు అనుభవించుచుండినప్పుడు బాధతో మూల్గాడు మరియు గిజగిజలాడాడు. ఈ రోజు వారు మనస్సు మొద్దుబారినవారై తికమకచెందినవారై యుండునట్లు చేసింది.

యేసు పాతిపెట్టబడియున్న సమాధి ద్వారము యొద్ద కాపాలాదారులను ఏర్పాటు చేయాలని యూదులు చేసిన మనవిని గూర్చిన ఒక సంక్షిప్త వర్ణన శనివారంనాడు సంభవించిన దానికి సంబంధించినంత వరకు గల ఒకే ఒక ప్రసక్తియై యున్నది. శనివారం నాడు శిష్యులు ఎక్కడికి వెళ్లిపోయారు, ఏంచేశారు మొదలైన విషయాలు సువార్తలలో ఏమియును

తెలియజెప్పబడలేదు. అట్లయినప్పటికిని, దేవుని వాక్యములో ఇవ్వబడిన వాస్తవములను గూర్చి మనలో గల ఊహలతోను అంతర్భావములతోను, ఈ అసాధారమైన ఏడవ రోజు ఏమైయుండినదో మనము క్రోడీకరించగలము.

కొందరు శిష్యులకు, *అది సిద్ధించని స్వప్నముల అంగలార్పు శనివారమై యుండినది.* యేసు మరణము వారికి భయభ్రాంతిని కలుగజేసింది, ప్రశ్నార్థకంగా మారిన సందేహాలతో వారి మనస్సులను వికలం చేసింది. ఆయన మూడవ దినమున మృతులలో నుండి లేచునని యేసు వారికి ముందుగా తెలియజెప్పాడు (మత్తయి 16:21). ఆయన పలికిన ప్రవచనమును వారు విన్నారు, కానీ ఆ ప్రవచనము వారి విశ్వాస వ్యవస్థలో ఒక విశిష్టమైన అంశమవలేదు. ఇప్పుడు, రక్షకుడు సిలువవేయబడుట చూచిన తరువాత, వారి జీవిత ప్రపంచంలో ఏమి జరుగుచుండినదో ఎరుగనివారై ఆశ్చర్యపడుచున్నారు.

ఇతరులకు, *అది ఎప్పటి వలెనే సాగు వ్యాపార వ్యవహారాల శనివారమై యుండినది.* సమాధి యొద్ద కావలికాయుటకు ఉంచబడిన సైనికులు ప్రతి రోజూ చేసికొన్నట్లుగానే వారి వారి పనులు చేసికొనుచుండిరి. వారు దేవుని కుమారుడు వారి పాపముల కొరకు మరణించినవాడు పరుండియుండిన సమాధి ద్వారము నొద్ద కాపలాకాయుచుండిరని మర్చిపోయి, ఆదేశాల మేరకు వారి పనులను నిర్వర్తించుచుండిన సైనికులై యుండిరి. ప్రపంచంలో సంభవించిన జీవితాన్నే మార్చివేయు అతి గొప్ప సంఘటనలో, మరుగున ఉండలేక మరుసటి దినాన్నే నలువైపుల మారుమ్రోగు సంఘటనలో, వారు భాగమైయున్నారు అను భావనయే వారిలో లేదు. వారికివ్వబడిన ఆనతికి ఆవల ఏముండిందో వారు అర్థంచేసికొనలేకపోయారు. ఆ శనివారం, వారికి ఎప్పటి వలెనే వారములోని మరొక రోజై యుండినది.

ఇంకా కొందరికి, *అది మహిమాన్వితమైన ఎదురుచూపుతో నిండిన శనివారమై యుండినది.* యేసు వారికి ముందుగా తెలియజెప్పిన విషయాన్ని శిష్యులలో కొందరు ఖచ్చితంగా గంభీరంగా పరిగణించుచుండిరి. ఆయన చెప్పిన వివరమును జ్ఞాపకం చేసికొన్నారు. ఆ విషయాన్ని వారు గ్రహించియుండినట్లయితే, ఆ శనివారం "(వారములోని ఆదివారమునకు) ముందటి దినము" అని వారు ఎరిగియుందురు. ఆయన మరణించిన మూడు దినముల తరువాత ఆయన మరలా లేచునని యేసయ్య చెప్పాడు. శనివారము మరణమే మరణించిన "ముందటి దినమై" యుండినది.

శనివారం నాడు శిష్యులు ఏంచేశారో యను ఈ సంక్షిప్త పునపరిశీలన ఒక ప్రశ్నను మనముందుంచుచున్నది: శనివారం మనకేమై యున్నది? దయచేసి గమనించండి, అలనాటి శనివారం నాడు జీవితం ఎలా ఉండిందో ఈ లోకములోని జీవితం మనకు ఈనాడు అలాగే ఉన్నది. కీర్తనలు, వారు మెస్సీయా రాకడ కొరకు వేచియుంటూ గడిపిన, "శనివారం" నాటి ఇశ్రాయేలీయుల జీవితమును మరియు ఆరాధనను వ్యక్తముచేయు సంకీర్తనములై యున్నవి. కష్టములు, ప్రశ్నలు మరియు ప్రయాసములు ఎదురైనప్పుడు, ఈ కీర్తనలు వారి దైనందిన జీవితంలో భాగమై యుండినవి. వారు ప్రభువు ఆగమనమునకు "ముందటి రోజున" దేవునితో నడుచుకొనవలెనను సవాలు వారి యెదుట ఉండినది.

మరొక విధంగా చూస్తే, ఈ రోజు మనకు "శనివారము," "ముందటి రోజు" అయి యున్నది. ఎందుచేతనంటే యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడ కొరకు మనము ఎంతో ఆశతో ఎదురుచూచుచున్నాము. మన రక్షకుని నోటనుండివచ్చిన వాగ్దానములను మనము

వినియున్నాము. ఆయన మరలా వచ్చునని చెప్పియున్నాడు, మరియు మనము ఈ వాగ్దానమును మన హృదయాల్లో దాచుకొని యున్నాము.

అలాగైతే మన "శనివారం" నాడు మనము ఎలా జీవిస్తున్నాము? అదొక సిద్ధించని స్వప్నముల దినమై యున్నట్లు జీవించుచున్నామా? ఎప్పటివలెనే వ్యాపార వ్యవహారముల రోజుగా గడుపుచున్నామా లేక చరిత్ర తారాస్థాయికి చేరుకొనుటకు ముందటి రోజైయున్నదని జీవిస్తున్నామా? మనము యేసు తిరిగి రానైయున్న ఆ మహాదినము కొరకు వేచియుంటూ దేవునితో నడువవలసియున్నదని లేఖనములు మనకు గుర్తుచేయుచున్నవి. యేసు నిన్నటి దినాన మరణించాడు, ఈ రోజు ఉదయమే లేచాడు రానైయున్నాడన్నట్లుగా మనము జీవించుదాము.

❖•❖•❖

*"నా ప్రాణమా, నీవేల క్రుంగియున్నావు?*
*నాలో నీవేల తొందరపడుచున్నావు?*
*దేవునియందు నిరీక్షణ యుంచుము" (కీర్తనలు 43:5ఎ).*